## క్లుప్తంగా

### ఇసుక లారీ పట్టివేత



**చోడవరం రూరల్:** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పట్టుకున్నట్టు సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ముద్దుర్తి వద్ద శారదా నది నుంచి ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో ఎస్‌ఐ బి.అప్పలనాయుడు, సిబ్బంది వెళ్లి లారీ(ఏపీ31టీఎస్ 4569)ని పట్టుకున్నారన్నారు. ఇసుక స్వాధీనం చేసుకుని లారీని చోడవరం పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు.

### 8 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

**చోడవరం రూరల్:** పట్టణంలో ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్టు సీఐ బి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. చినబజారు వీధిలోని పోలమాంబ అమ్మవారి గుడి దగ్గర పేకాడుతున్న సమాచారంతో ఎస్‌ఐ సూర్యనారాయణ, తన సిబ్బందితో శుక్రవారం దాడి చేశారన్నారు. ఆ సమయంలో ఎనిమిది మందిని అరెస్టు చేసి, వారి నుంచి పేకముక్కలు, రూ.5,750 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎస్‌ఐ సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

### రోలుగుంటలో 'గడపగడపకు' విజయవంతం

**రోలుగుంట:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో మండలంలో రెండు మాసాల క్రితం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం కొవ్వూరులో విజయవంతంగా ముగిసింది. సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ ఆధ్వర్యంలో ధర్మశ్రీ ఉత్సాహంగా పాల్గొని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మలసాల భాస్కరరావులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాలుగేళ్లలో పొందిన సంక్షేమ లబ్ధికి సంబంధించి బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. సంక్షేమాలతోపాటు మీలో ఒకడిగా నా సేవలు వినియోగించుకోవాలని, అందరికీ అండగా ఉంటానని గ్రామస్తుల్లో ఆనందం, నమ్మకం నింపారు. వైస్ ఎంపీపీ దోసపల్లి రాజు, మాజీ ఎంపీపీ శెట్టి సత్యనారాయణమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు పోతల లక్ష్మీశ్రీనివాస్, గొర్లె చెల్లమ్మనాయుడు, సర్పంచ్‌లు కర్రి రాము, బగుడు వెంకటరమణ, మాజీ సర్పంచ్‌లు కుంచంగి హరిబాబు. తమటపు సత్యంనాయుడు, ఎంపీటీసీ గొర్లె రామన్, మాజీ ఎంపీటీసీలు శెట్టి వెంకటరాజారావు, నక్కా రమణ, కన్నడ చలనచిత్ర హీరో గొందు సిద్దూ పాల్గొన్నారు.

### బోరు బావి నిర్మాణానికి భూమిపూజ



ఎ.కోడూరులో భూమిపూజను చేస్తున్న నాయకులు

**కె.కోటపాడు:** ఎ.కోడూరులో జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామని ఎంపీటీసీ లెక్కల శంకరరావు అన్నారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో మంజూరైన రూ.57 లక్షలతో మోటారు బోరు బావి నిర్మాణానికి శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఉప సర్పంచ్ దొగ్గ దేముళ్లు, పార్టీ గ్రామ అధ్యక్షురాలు బొడ్డు ప్రకాశమ్మ, సచివాలయ కన్వీనర్ బొడ్డు శ్రీను, కోటకల నానాజి, పీఎంసీ మాజీ చైర్మన్ పుట్టా శ్రీధర్ పాల్గొన్నారు.

### రోగి సహాయకురాలి నగ, నగదు చోరీ

**చోడవరం రూరల్:** పట్టణంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో రోగి సహాయకురాలి బంగారు తాడు, రూ.3 వేలు, సెల్‌ఫోనును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని చోడవరం సీఐ బి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... స్థానిక శ్రీరామ తల్లీపిల్లల ఆస్పత్రికి చీడికాడ మండలం వెల్లంకి గ్రామానికి చెందిన అల్లు కృష్ణవేణి తన కుమార్తెను ఈ నెల 5న తనిఖీ నిమిత్తం తీసుకుని వచ్చింది. కుమార్తె ఆరోగ్య రీత్యా ఆ రోజు రాత్రికి ఆమె ఆస్పత్రిలోనే ఉండాల్సి వచ్చింది. రాత్రికి బెడ్‌పై పడుకున్న సమయంలో తన మెడలోని బంగారుతాడు, కీప్యాడు మొబైల్ తన చిక్కంలో వేసుకుని తలదిండు కింద పెట్టుకుని నిద్రపోయింది. మధ్య రాత్రి సమయంలో లేచి చిక్కం చూసుకోగా మాయమైంది. దీనిపై బాధితురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.





రోలుగుంటలో నివాళులర్పించిన విప్ ధర్మశ్రీ, జెడ్పీటీసీ లక్ష్మీరమణమ్మ





చోడవరం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విప్ ధర్మశ్రీ



నర్సీపట్నం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ: చీడిగుమ్మలలో సినీనటుడు జోగినాయుడు, జెడ్పీటీసీ గిరిబాబు

# అన్నదాతల ఆత్మ బంధువు వైఎస్సార్

- సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చెరగని ముద్ర
- ఆయన ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన
- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్
- వాడవాడలా ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



మాడుగుల రూరల్: కె.జె.పురంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కె.కోటపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్, తదితరులు

**దేవరాపల్లి:** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి అన్నదాతల ఆత్మబంధువుగా మారారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. తెనుగుపూడిలో నియోజకవర్గ స్థాయిలో శనివారం జరిగిన మహానేత వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి పథకాలతో తెలుగు ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఆరోగ్యశ్రీ, ఫీజురీయంబర్స్‌మెంట్, జలయజ్ఞం తదితర పథకాలతో పేదల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆర్బీకేలు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు, రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ యంత్ర సేవా పథకం, జగనన్న పాల వెల్లువ, తదితర విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యంలతో కలిసి కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు.

**500 మంది పేద మహిళలకు చీరల పంపిణీ**

**చోడవరం:** మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసమే పుట్టి సంక్షేమ పాలనతో వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కొనియాడారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు చోడవరం నియోజకవర్గంలో వాడవాడలా శనివారం ఘనంగా జరిగాయి. పట్టణ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి ధర్మశ్రీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కొత్తూరు జంక్షన్ వద్ద, గాంధీ గ్రామం, గోవాడలో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయంలో 500 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక 30 పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంచిపెట్టారు. తండ్రి బాటలోనే తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. ఎంపీపీ గాడి కాసు, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు పాల్గొన్నారు.

**రోలుగుంట:** మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. రోలుగుంటలో జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ మద్దు తాతబాబు, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.

**నర్సీపట్నం:** మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కొనియాడారు. శనివారం అబిద్‌సెంటర్‌లోని మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షుడు ఏకాశివ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ కాపువీధిలోని మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, వైద్యులు రాజశేఖర్, లక్ష్మీకాంత్ నివాళులర్పించారు.

**రావికమతం:** ఎంపీపీ పైల రాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మీనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు తదితరులు రావికమతంలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కొత్తకోటలో డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, సర్పంచ్ కోన లోవరాజు, నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

**మాడుగుల:** స్థానిక పాత బస్టాండ్‌లో మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఎంపీపీ వేమవరపు రామధర్మజ ఘన నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనువాసరావు, ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి పాల్గొన్నారు.

**కె.కోటపాడు:** వైఎస్సార్ జయంతి వేడుకల్లో భాగంగా కె.కోటపాడులో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు పాల్గొని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొరువాడలో ఎంపీటీసీ చీపురుపల్లి అచ్చిబాబు, వారాడలో సర్పంచ్ గొర్రుపోటు సౌజన్య, వైస్ ఎంపీపీ లెక్కల నాగ విజయలక్ష్మి, రొంగలినాయుడుపాలెంలో సర్పంచ్ పైల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ రొంగలి సత్యనారాయణ, చౌడువాడలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్ వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

**మాడుగుల రూరల్:** కె.జె.పురం కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, సర్పంచ్ జామి రమణబాబు నివాళులర్పించారు.

**గొలుగొండ:** మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఏఎల్‌పురంలో నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జోగుంపేటలో పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, చీడిగుమ్మలలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, సినీ నటుడు జోగినాయుడు వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఏఎల్‌పురంలో సర్పంచ్ లోచల సుజాత 30 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. గొలుగొండ ఆస్పత్రిలో రోగులకు సర్పంచ్ బుజ్జి పండ్లు పంచిపెట్టారు.

**నాతవరం:** సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, నాతవరంలో జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, పామాయిల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పైల పోతురాజు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. గన్నవరం మెట్ట వద్ద వైస్ ఎంపీపీ పైల సునీల్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, గునుపూడిలో పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, సర్పంచ్ వేముల సూర్యనారాయణమూర్తి, ఎంపీటీసీ పోలుపర్తి వెంకటరమణ, ములగపూడి బెన్నవరంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు శిరుసుపల్లి నర్సింగరావు, ఎంపీటీసీ తమరాన లోవకృష్ణ, సర్పంచ్ ఎం. నాగమణి, పార్టీ సీనియర్ నేత ఇట్లంశెట్టి గోవిందరావు, శృంగవరంలో సర్పంచ్ ఉలబాల శ్రీనివాసరావు కేక్ కట్ చేసి వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

**బుచ్చెయ్యపేట:** మండల వ్యాప్తంగా వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరదేవి, వైస్ ఎంపీపీ దొండా లలితానారాయణమూర్తి, గొంపా చినబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, కోఆపరేటివ్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు పాల్గొన్నారు.

**మాకవరపాలెం:** మండలంలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా తామరం జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నేతలంతా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. రామన్నపాలెంలో సర్పంచ్ అయ్యప్ప, వైస్ ఎంపీపీ రాజారావు నివాళులర్పించారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు రుత్తల లక్ష్మి, రాజారావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, తూర్పు కాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గొర్లి వరలక్ష్మి, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను పాల్గొన్నారు.

**చీడికాడ:** మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి నివాళుర్పించారు. చీడికాడలో ఎంపీపీ కురచా జయమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యువజన విభాగం అధ్యక్షులు స్వామినాయుడు, తురువోలులో జెడ్పీటీసీ లాలం శారదా జానకీరాం, వరాహాపురంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు వైఎస్‌ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



రావికమతం: నివాళులర్పిస్తున్న ఎంపీపీ పైలరాజు, మండలాధ్యక్షుడు మహాలక్ష్మినాయుడు



మాడుగులలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రామధర్మజ తదితరులు



బుచ్చెయ్యపేట: దిబ్బిడిలో రైతులు, పిల్లలతో కలిసి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ



చీడికాడలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నేతలు



నివాళులర్పిస్తున్న సన్యాసిపాత్రుడు



మాకవరపాలెం మండలం తామరంలో నివాళులర్పిస్తున్న నేతలు



గొలుగొండ: ఏఎల్‌పురంలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు

## వైఎస్సార్‌సీపీలో 25 టీడీపీ కుటుంబాల చేరిక

**చీడికాడ:** జి.కొత్తపల్లిలోని పిట్టపనుకు, పేటం వారి కల్లాలకు చెందిన 25 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కొల్లి శ్రీను, కొల్లి రామునాయుడు, ఎంపీటీసీ కొల్లి నాగమణిల ఆధ్వర్యంలో దేవరాపల్లి మండలం తారువ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన టీడీపీ నేతలు కొల్లి అప్పలనాయుడు, కొల్లి సంతోష్, కరక నాగరాజు, కొల్లి ఈశ్వరరావు, అచ్చిబాబు, సోమునాయుడు, సన్నిబాబు తదితరులు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులై, డిప్యూటీ సీఎం నాయకత్వంలో పని చేసేందుకు చేరామన్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన 25 కుటుంబాల నేతలతో డిప్యూటీ సీఎం బూడి

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- త్రిచక్ర వాహనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గణేష్

**నర్సీపట్నం:** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహకార సంస్థ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్‌తో కలిసి ఆయన వీటిని అందజేశారు. అనంతర ఆమె మాట్లాడుతూ వలంటీర్‌గా సేవలందించిన తనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చైర్‌పర్సన్‌గా చేసినందుకు గర్వపడుతున్నారన్నారు. రాష్ట్రంలో 1,700 మంది దివ్యాంగులకు రూ.170 కోట్లతో బైక్‌లు పంపిణీ చేశామన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి 14 త్రిచక్ర వాహనాలు మంజూరు కాగా, పదిమందికి ఇచ్చామని, మిగిలిన వారికి త్వరలోనే ఇస్తామన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ జగదీష్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, పార్టీ నాయకులు రుత్త శ్రీనివాసరావు, పెట్ల భద్రాచలం పాల్గొన్నారు.



మూడు చక్రాల బైక్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్, చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్

## ఇనాం భూములకు పట్టాల మంజూరుకు కృషి

**నర్సీపట్నం:** ఇనాం సాగుదారులకు పట్టాలు మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. గొలుగొండ మండలం యల్లవరం రెవెన్యూలో ఇనాం భూముల సమస్యలపై ఆర్డీవో హెచ్.వి. జయరాం, తహసీల్దార్ ఆనందరావు, రెవెన్యూ సిబ్బందితో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏళ్లుగా 1500 ఎకరాల ఇనాం భూములు సాగు చేస్తున్న 321 మంది రైతులకు రైతు భరోసా వర్తింపజేశామన్నారు. ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి పాల్గొన్నారు.



ఆర్డీవోతో సమావేశమైన ఎమ్మెల్యే గణేష్

## త్రిచక్ర వాహనాలు సమకూర్చుతా

- 11 మంది దివ్యాంగులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

**చోడవరం:** సీఎస్‌ఆర్ నిధుల నుంచి వివిధ కంపెనీల సహకారంతో మరికొంత మంది దివ్యాంగులకు ట్రై మోటారు సైకిళ్లను సమకూర్చేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ భరోసా ఇచ్చారు. చోడవరం నియోకవర్గంలో 11 మంది దివ్యాంగులకు వీటిని శనివారం ఆయన పంపిణీ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం వీటిని సమకూర్చింది. ఈ సందర్భంగా విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ విద్య, ఇతర సదుపాయాలతోపాటు ఉద్యోగావకాశాల్లో ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు. దివ్యాంగులమని బాధపడకుండా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, డాక్టర్ బండారు సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ బండి నూకాలమ్మ, వికలాంగుల శాఖ ఏడీ జగదీష్, ఉప సర్పంప్ పుల్లేటి వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, పార్టీ మహిళా ప్రతినిది బొగ్గ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



ట్రైమోటారు సైకిళ్ల పంపిణీలో విప్ ధర్మశ్రీ

## ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

- పీనారపాలెంలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

**నర్సీపట్నం:** జగనన్న సురక్షతో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ 1వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, నాయకులతో కలిసి ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయ పరిధిలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, ముస్లిం కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, వార్డు ఇన్‌చార్జి నల్లబెల్లి రామకృష్ణ, కౌన్సిలర్లు సిరసపల్లి నాని, వీరమాచినేని జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, మహిళా విభాగం అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, పార్టీ నాయకులు యాదిగిరి శేషు, గంటా లలిత, లోకవరపు శారద, కణితి అన్నపూర్ణ, చిటికెల కన్నబాబు, వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహసీల్దార్ అన్నాజీరావు పాల్గొన్నారు.

### వేడుకగా నగర సంకీర్తన

**మాకవరపాలెం:** వేంకటేశ్వరస్వామి నగర సంకీర్తనను భక్తులు వేడుకగా నిర్వహించారు. తామరంలో వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మాకవరపాలెం నుంచి ఆలయం వరకు ఈ కార్యక్రమం చేపట్టారు. గోవిందుడి చిత్రపటంతో భక్తిగీతాలు ఆలపించుకుంటూ నగర సంకీర్తన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

### 139 మందికి వైద్య పరీక్షలు

**కె.కోటపాడు:** ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో భాగంగా ఎ.భీమవరంలో 139 మంది రోగులను చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి సుబ్రహ్మణ్యం పరీక్షించారు. వర్షాకాలంలో దోమల వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, ఏఎన్‌ఎం పాల్గొన్నారు.

## గృహసారథులు, వలంటీర్ల సేవలే కీలకం

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

**రోలుగుంట:** ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించి మంచి పేరు రావాలంటే, గృహసారథులు, వలంటీర్ల సేవలే కీలకమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి కొవ్వూరు సచివాలయంలో ఆయన సమీక్షించారు. వారి విధులు, సంక్షేమ పథకాలపై చర్చించారు. కొట్లాది రూపాయల టర్నోవర్ కలిగిన బ్యాంకుల్లో లక్షలాది రూపాయల గ్యారంటీ తీసుకుంటారని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం గృహసారథులు, వలంటీర్లపై నమ్మకంతో సంక్షేమ పథకాల సొమ్ము లబ్దిదారులకు బట్వాడా చేస్తున్నారన్నారు. సర్పంచ్ కాంతమ్మ, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.